వైఎస్ఆర్ కడప వార్త

తెలుగు జాతీయ దినపత్రిక



మంగళవారం 28 ఏప్రిల్ 2026


## 30న జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాత వార్త

భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 30న గురువారం ఉదయం 9:30 అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆట స్థలము ప్రొద్దుటూరులో సీనియర్ విభాగంలో స్త్రీ, పురుషులకు 100 మీ, 200 మీ, 400మీ, 800 మీ, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో జిల్లాస్థాయి పందెములు నిర్వహించబడునని భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి అమ్మార్ భాష, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బసిరెడ్డి వీర కళ్యాణ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని మే నెల 4,5వ తేదీలలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించబడే స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ కు ఎంపికావుతారని ఇందులో పాల్గొనదలచినవారు 18 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనలని వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫికెట్ తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని వివరాలకై 9949686586, వై అహ్మార్ భాషను సంప్రదించగలరు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని వినతి..

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



గోవును జాతీయ ప్రాణిగా ప్రకటంచాలని దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా జాతీయ స్థాయిలో స్వామీజీలు, సాదువులు, సంతులు, నిర్ణయించిన మేరకు విశ్వాహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కడప జిల్లా కలెక్టర్ ఆఫీష్ లో డి ఆర్ వో కు వినతి అందించారు. అనంతరం కడప డిప్యూటీ తహసీల్దార్ కు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె వి.లక్ష్మి నారాయణ రెడ్డి, లక్ష్మణ్ రావు, గజ్జల రామ కృష్ణ రెడ్డి, లేక రాజు, బాలాజీ, విహెచ్పి నాయకులు మనోహర్ రెడ్డి, వంకదార శ్రీనివాసులు, పాల్గొన్నారు.


30 YEARS ANNIVERSARY

# 'వార్త'కు 30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యలే అజెండాగా... పాలకులను ప్రశ్నిస్తూ...
అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తూ...
ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలస్తున్న 'వార్త' జాతీయ
దినపత్రికకు హృదయపూర్వక
30వ వార్షికోత్సవ శుభాకాంక్షలు...
"మూడు దశాబ్ధాలుగా పత్రికను విజయవంతంగా
నడుపుతున్న యాజమాన్యానికి, అహర్నిశలు శ్రమిస్తున్న
విలేకరులకు ఇవే మా అభినందనలు"

SSE™



SHIRDI SAI
ELECTRICAL LTD

Ramanjaneyapuram,
Industrial Estate, KADAPA.

# తాగునీటి సమస్యను పరిష్కరించాలని వినతి పత్రం





ముద్దనూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలోని గత మూడు నెలల నుంచి తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పరిష్కరించడం లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మార్వో అలీ ఖాన్ డిప్యూటీ ఎండిఓ వీరభద్రుడుకు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహులు కు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ కరిష్మా మాట్లాడుతూ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేకపోవడంతో నీళ్ల ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాలాంటి వాళ్ళ పరిస్థితి ఇలా ఉంటే సామాన్యమైన ప్రజల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. మసీ ద్ ఎదురుగా అధికారులు తీసిన మురికి కాలువలో నే త్రాగునీటి పైప్ లైన్‌ను ఏర్పాటు చేశారు, రహదారి పక్కనే గాలి పైపు అమర్చారు, ఆ పైప్ లైన్ ఎప్పుడైనా సమస్య తలెత్తి పగిలిపోయిన మురికి నీరు పైప్ లైన్ లో చేరి ప్రజలు వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది, అధికారులు ఈ పైపులైను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించకపోతే అధికారులపై కడప జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసి ధర్నా చేస్తామని తెలిపారు. పంచాయతీ ఈవో వీలైనంత త్వరలో సమస్యను పరిష్కరించి తాగునీరు అందిస్తామని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

## వెయ్యినూతలకోనలో విశ్వక్సేన ఆరాధన

పెండ్లిమర్రి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వెయ్యినూతలకోన నందు సోమవారం విశ్వక్సేన ఆరాధన వాసుదేవ పుణ్యావాచనం, శాంతిహోమం జరిగాయని ఆలయ వంశపారంపర్య ధర్మకర్త పిన్నపాటి నరసింహ హరిప్రసాద్ ఒక ప్రటనలో తెలిపారు. మంగళవారం విశేష హోమం, గరుడాల్వార్ వారి ప్రతిష్ట ఉంటాయని ప్రజలందరూ గరుడ అల్వార్ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన తెలిపారు. విశేషంగా గరుడ ప్రసాదం ఇవ్వడం జరిగింది. గరుడ ప్రసాదం ఇవ్వడం జరిగింది. ఈ ప్రసాదం స్వీకరిస్తే సంతాన భాగ్యం కలుగుతుందన్నారు.

## పెట్రోలు బంకు యజమానులతో సమావేశం



పెండ్లిమర్రి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండలంలోని పెట్రోలు బంకుల యజమానులతో సోమవారం పెండ్లిమర్రి సీఐ చల్లనిదొర, ఎస్సై తులసీ నాగప్రసాద్‌లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెట్రోలు, డీజిల్ సరఫరా చేయాలని ప్రభుత్వం నియమ నిబంధనలు పాటించాలని సూచించారు. రైతులకు, ప్రజలకు డీజిల్, పెట్రోలు ఇబ్బందులు రాకుండా సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పెట్రోలు బంకుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నివాస ప్రాంతంలో

# సెల్‌టవర్ నిర్మాణం ఆపాలి



ముద్దనూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

పట్టణంలోని పాత స్వప్న థియేటర్ సమీపాన నివాస గృహాల మధ్య ఎలాంటి సరైన అనుమతులు లేకుండా సెల్ టవర్ నిర్మాణం చేపట్టడం పట్ల ప్రజలు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. జనావాస ప్రాంతంలో టవర్ నిర్మాణం చేపట్టడం ప్రజల ప్రాణాలతో ఆటలాడటమేనని వారు మండిపడ్డారు. టవర్ ద్వారా వెలువడే రేడియేషన్ కారణంగా చిన్నపిల్లలు, గర్భిణీలు, వృద్ధులు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదం ఉందని మహిళలు ఆందోళనల వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్యలో సెల్ టవర్ నిర్మాణాలు చేపట్టడం అన్యాయమని, చట్ట విరుద్ధమని వారు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మహిళలు, ప్రజలు ఐక్యంగా కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎమ్మార్వో అలీ ఖాన్ డిప్యూటీ ఎంపీడీవో వీరభద్రుడు కి మరియు మేజర్ పంచాయతీ ఈవో నరసింహులుకు వినతి పత్రం అందజేశారు. అధికారుల పూర్తి స్థాయి విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సెల్ టవర్ పనులను నిలిపివేయకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టేందుకు వెనుకాడబోమని ప్రజలు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రతలను కాపాడడం ప్రభుత్వ బాధ్యత అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ప్రజలు పాల్గొన్నారు.

## భూములు కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్న తమ ఆరోపణలపై ప్రమాణానికి సిద్ధం

ప్రొద్దుటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం బొల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని 150 కోట్ల విలువ చేసే 9 ఎకరాల ప్రభుత్వ భూమిని టిడిపి నాయకులు నంద్యాల కొండారెడ్డి కాజేసే ప్రయత్నం చేస్తున్నారన్న తమ ఆరోపణలపై టిడిపి నాయకులు ప్రమాణం చేసేందుకు సిద్ధమా అని మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి సవాల్ విసిరారు. సోమవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పట్టణంలోని బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో వున్న 9 ఎకరాల 68 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి దొరసానిపల్లె టిడిపి నాయకులు అరవ మునివర, చౌటపల్లె టిడిపి నాయకులు లక్ష్మిరెడ్డి తో కలిసి స్వాహా చేసే ప్రయత్నాలు చేస్తున్నారని, అది వాస్తవమా కాదా అని ఆత్మ పరిశీలన చేసుకుని తెలపాలని ఆయన కోరగా, ఎమ్మెల్యే వరద గానీ, ఆయన తనయుడు నంద్యాల కొండారెడ్డి గానీ స్పందించకపోగా మాజీ కౌన్సిలర్ తో మీడియా సమావేశం నిర్వహించడం సరికాదన్నారు. తాము ఈ భూమిని గత ప్రభుత్వంలో స్వాహా చేయాలనుకుంటే కోర్టులో కేసు నడుస్తూ కలెక్టర్ హరి కిరణ్ విచారణ కోరగా అది ప్రభుత్వ భూమి అని స్టేట్ మెంట్ ఎలా ఇచ్చేవారని ప్రశ్నించారు. కాగా ఈ భూమిని రామేశ్వరం వారు ప్రవీణ్ అనే వ్యక్తికి అమ్ముతామని అగ్రిమెంట్ చేయించుకున్నారని, ప్రస్తుత పరిణామాలను బట్టి రామేశ్వరం వారిని ప్రవీణ్ అనే వ్యక్తి రామేశ్వరం వారిని ఇంటికి పిలిపించుకొనగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఎస్పీ కి ఫోన్ ద్వారా విషయం తెలపలేదా అని ప్రశ్నించారు. ఈ భూమిని ఎవరూ స్వాహా చేయలేరని స్పష్టం చేశారు. ఈ భూమి విషయంలో కేవలం కొండారెడ్డి కి మాత్రమే లాభమన్నారు. ఈ భూమి విషయంలో తాము ఎమ్మెల్యే, ఆయన తనయుడిపై చేసిన ఆరోపణలకు కట్టుబడి వున్నామని, ఈ విషయమై శివాలయం సెంటర్ లేదా కాణిపాకం లో ప్రమాణానికి సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఖాజామోహిద్దీన్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, గుర్రం లావణ్య, నాయకులు గంజికుంట ఆంజనేయులు, ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వెల్లాల బ్రహ్మోత్సవాలు

రాజుపాళెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాలలో సోమవారం ప్రత్యేక పూజలతో ధ్వజారోహణ కార్యక్రమంతో వైభవంగా వెల్లాలా బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనవి. పుణ్యక్షేత్రంలోని మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి, సంజీవరాయ స్వామి, భీమలింగేశ్వర స్వామి ఆలయాల్లో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ స్థాపన, ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగినది. నేడు మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీదేవి భూదేవి సమేతంగా స్వామివారి కల్యాణోత్సవం, 30వ తేదీ గురువారం హనుమంత ఉత్సవం, మే 1వ తేదీన గరుడోత్సవం, మే 3వ తేదీన స్వామివారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణరెడ్డి, వెంకటరమణలు తెలిపారు. ఈ క్షేత్రంలో శ్రీ ఆంజనేయ స్వామి సంజీవని పర్వతంతో సంజీవ రాయునిగా భక్తులకు దర్శనమిస్తాడు. వెల్లాల బ్రహ్మోత్సవాలు ప్రతి ఏడాది భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొను భక్తులతో బ్రహ్మాండంగా గొప్పగా నిర్వహించడం ఓ ప్రత్యేక విశేషం.



## రాచమల్లును విమర్శించే స్థాయి మురళీధరరెడ్డికి లేదు

### వైసిపి పట్టణ అధ్యక్షులు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే ఈ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డికి కి లేదని వైసిపి పట్టణ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల బొల్లవరం వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలోని 150 కోట్ల విలువగల తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని కాజేసేందుకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి తనయుడు నంద్యాల కొండారెడ్డి ప్రయత్నం చేస్తున్నారని దానికి సంబంధించిన ఆధారాలతో ఆరోపణలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్రెడ్డి మీడియా సమావేశం నిర్వహించిన సంగతి తెలిసిందే. రాచమల్లు చేసిన ఆరోపణలపై ప్రజలకు సరైన సమాధానం చెప్పాల్సిన ఎమ్మెల్యే వరద, నంద్యాల కొండారెడ్డిలు బలహీనమైన మాజీ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి తో మీడియా సమావేశం నిర్వహించి రాచమల్లు పై సత్య దూరమైన విమర్శలు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి చరిత్ర ప్రొద్దుటూరు ప్రజలకు తెలుసన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

మైదుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏప్రిల్ 27, 2026 జూలై 27 2026 వరకు గోవు గౌరవ దినం నిర్వహిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాచనూరు సుబ్బారాయుడు ఆధ్వర్యంలో గోవును హిందువులు పవిత్రమైన దేవతగా భావిస్తారని, దేశం మరియు భారతీయ సంస్కృతి ప్రయోజనం కోసం అన్ని స్వదేశీ భారతీయ గోవులకు జాతీయ గౌరవము కల్పించడానికి రాజ్యాంగ చట్టంలో అహింస మార్గాల ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలూ గోవుల సంరక్షణకు మరింత కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుచూ మండల తహశీల్దారు రాజసింహ నరేంద్ర గారికి వినతి పత్రము అందచేశారు. తహశీల్దారు ద్వారా రాష్ట్ర పతి మరియు ప్రధాన మంత్రికి ఈ వినతి పత్రమును పంప వలసినదిగా కోరడమైనది. అంతేకాకుండా దేశంలో భక్తులు, రక్షకులు అందరూ భారతీ సంప్రదాయం యొక్క రక్షకులు దేశం మరియు భారతీయ సంస్కృతి జనం కోసం అన్ని స్వదేశీ భారతీయ పశువుల కు, జాతీయ గౌరవం కల్పించడానికి రాజ్యాంగ చట్టంలో అహింసా మార్గం ద్వారా కేంద్ర మరియు ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం మా ప్రాథమిక లక్ష్యం. భారతంలో వధపై పూర్తి నిషేధం విధించడం ద్వారా స్వదేశీ జాతులు పూర్తిగా రక్షించడం, గోవు (గౌ మాత) కు జాతీయ వల్లీ, జాతీయ దేవత, జాతీయ వారసత్వం,గో సేవకు కేంద్రం చట్టాలను అమలు చేయడం మరియు భారత దేశంలో సమాజాన గోసేవ చేయడం, ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, మేత బోర్డులు ఏర్పాటు చేయడం, మేత భద్రతా విధానాలను నిర్వచించడం, గోఆధారిత వ్యవసాయాన్ని నిర్ధారించడం, చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాచనూరు సుబ్బారాయుడు జిల్లా ఉపాధ్యక్షులు, వడ్ల దేవేంద్ర మైదుకూరు అర్బన్ మండల అధ్యక్షులు, జి.రాజ మోహన్ రెడ్డి, ఆర్ .రామ కృష్ణ, యం కిశోర్, కె.హరి రాయల్ , బ్లూ వేల్స్ స్కూల్ కేశవ, శీను, పి. సుబ్బరాయుడు, వరప్రసాదు, భువేష్, శంకర్ పాల్గొన్నారు.



## గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి



సిద్ధవటం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని మండల తాసిల్దార్ ఆకుల తిరుమలబాబుకు శ్రీ లక్ష్మీ ప్రసన్న గోశాల ట్రస్టు తరుపున వినతిపత్రం సమర్పించారు. మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ ఆకుల తిరుమల బాబుకు సోమవారం శ్రీలక్ష్మి నరసింహ గోశాల ట్రస్టు తరుపున వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గోశాల ట్రస్ట్ చైర్మన్ నరసింహస్వామి మాట్లాడుతూ గోమాతను జాతీయ గోవుగా ప్రకటించాలని వినతి పత్రం సమర్పించామని రాష్ట్ర స్థాయిలో అన్ని మండలాల్లో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గోశాలట్రస్ట్ సభ్యులు వెంకట రమణారెడ్డి, గంజి సుబ్బరాయుడు, రోశయ్య, రమణారెడ్డి, శివబాలరాజు, రాము పాల్గొన్నారు.

## నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మానుగుంట రవిశంకర్ ఎంపిక

బద్వేలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త



నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కడప జిల్లా బద్వేల్ ప్రాంతానికి చెందిన మానుగుంట రవిశంకర్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు, ప్రధాన కార్యదర్శి బొనిగల హైమా టై రావు వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కార్యవర్గం ఆమోదంతో రవిశంకర్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మానుగుంట రవిశంకర్ మాట్లాడుతూ, రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అలాగే వైఎస్ఆర్ కడప జిల్లాలో అసోసియేషన్ విస్తరణకు శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఏబీ రామకృష్ణమ రాజు, ప్రధాన కార్యదర్శి యూ. రామసుబ్బన్న, గౌరవాధ్యక్షుడు కూరాకు రవీంద్రతో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా బద్వేల్ ప్రాంతంలో ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తున్న రవిశంకర్, ఆర్ఎస్ ఫౌండేషన్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఆయన రాష్ట్ర స్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల జిల్లా, మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలపతి రాజు, ఆదిల్ భాష, సుబ్బయ్య, కూరాకు రవి, సుబ్బరాయుడు, ఆనంద్, మల్లికార్జున, రామ కృష్ణ, వెంకటరమణ, కృష్ణయ్య, రమణారెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజా వాసిరెడ్డి వెంకటాద్రి జయంతి



వేంపల్లె ఏప్రిల్ 27 (ప్రభాత వార్త)

స్థానిక వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రముఖ జమిందారు, స్వాతంత్ర సమరయోధుడు, పేదల పక్షపాతి రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు 266వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చరిత్ర, తెలుగు శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం అతిథులు, కళాశాల సిబ్బంది వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ డా. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడని, స్వాతంత్ర ఉద్యమానికి నాంది పలికిన మహనీయుడని పేర్కొన్నారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర మాట్లాడుతూ వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు వంటి మహనీయులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. చరిత్ర శాఖాధ్యాపకులు డా. బాలకొండ గంగాధర్ ఆయన చరిత్రలో విశిష్ట స్థానం పొందారని పేర్కొన్నారు. తెలుగు శాఖాధ్యక్షురాలు డా. ఎల్. నాగలక్ష్మి దేవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా. కొండ సతీష్, లైబ్రరీ శాఖాధిపతి డా. పి. మాధవరావు, భౌతిక శాస్త్ర శాఖాధిపతి ఓబుల రెడ్డి, గణిత శాస్త్ర శాఖాధిపతి డా. సుధాకర్, డా. రామకృష్ణ, డా. శ్రీకాంత్ రెడ్డి, డా. మల్లేశ్వరమ్మ, కిరణ్మయి, షఫీ వుద్దీన్, ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్, రాజారెడ్డి, పీడీ రాచవీటి తేజేంద్రతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డికి సత్కారం



సిద్ధవటం, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడ్డ కార్యకర్తలకు సముచిత న్యాయం టిడిపికే సాధ్యమని మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష తెలిపారు. మండల కేంద్రమైన సిద్ధవటం ఎంపీపీ సభ భవనంలో సోమవారం టిడిపి రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్‌రెడ్డికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ చైర్మన్ సయ్యద్ జవహర్ భాష మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడ్డ శనివారపు మోహన్ రెడ్డికి టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడిందని తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రతి ఒక్కటి అమలు చేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పార్టీ విజయం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు జ్యోతి జగదీశ్వర్ రెడ్డి సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు నిత్యపూజ కోన చైర్మన్ రాజేంద్రప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, సయ్యద్ జవహర్ భాష, మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, ఎంపీపీ ప్రతినిధి జ్యోతి చంద్రశేఖర్, సింగిల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, మాజీ సింగిల్ డైరెక్టర్ ఖాజాపీర్, వెంకటయ్య, వినోద్, మస్తాన్ టిడిపి నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రజాజీవనం స్తంభించిపోయింది.

వేంపల్లి, ఏప్రిల్ :27 (ప్రభాత వార్త )

పెట్రోలు,డీజల్ కొరతలేదని ఒకవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,అధికారులు చెబుతున్నా మరోకవైపు ఎక్కడ చూసినా పెట్రోల్,డీజిల్ బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. చంద్రబాబు ప్రభుత్వం మొద్దు నిద్దర నిద్రపోతోంది అని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాజీవనం స్తంభించిపోయింది. ప్రయాణాలు నిలిచిపోయాయి. సరుకు రవాణా నిలిచిపోయింది. వ్యవసాయ రంగానికి కావలసిన డీజిల్ లభించడం లేదు. ఆయిల్ కంపెనీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కైనట్లు స్పష్టంగా అర్థం అవుతుంది. పశ్చిమ బెంగాల్లో రెండవ దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే పెట్రోల్ డీజిల్ ధరలు పెంచేటట్లు కనిపిస్తోంది. అందుకోసమే కంపెనీలు పెట్రోల్ డీజిల్ సరఫరాలో కోత విధిస్తున్నట్లు దానికి పశ్చిమాసియా యుద్ధాన్ని సాకుగా చూపిస్తున్నట్లు అర్థమవుతుంది అని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. స్వర్ణాంధ్ర దేవుడెరుగు,ముందు రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొడత లేకుండా చూడాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వానికి సూచించారు.

## నిబంధనకు లోబడి వాహనాలను నడపాలి

రాజుపాళెం, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:



వాహనదారులు రహదారి నిబంధనలకు లోబడి వాహనాలను నడపాలని ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి వాహనదారులకు తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ప్రధాన రహదారిలో ప్రయాణించు వాహనాలను ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలను నడుపుతూ ప్రయాణ భద్రతను పాటించాలని తెలిపారు.

## అంతిమ సంస్కారాలు

ప్రొద్దుటూరు అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాత వార్త



రుక్మిణమ్మ అనే వృద్ధురాలు రాజీవ్ సర్కిల్ నందు మరణించగా పోలీసు సిబ్బంది స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యూ ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్‌ను సంప్రదించగా వారు సోమవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,గంగాధర్,దస్తగిరి,కమల్ భాష,గౌస్ పాల్గొని అంత్యక్రియలను పూర్తి చేశారు. మేఐహెల్ప్యూ ఫౌండేషన్ నిరంతరం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ, అవసరంలో ఉన్న వారికి అండగా నిలుస్తుందని ఫౌండేషన్ సభ్యులు పేర్కొన్నారు.

## ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి వేడుకలు

పులివెందుల ఏప్రిల్ 27, ప్రభాతవార్త :

పులివెందులలోని ఆహార సాంకేతిక కళాశాలలో సోమవారం "శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు జయంతి కార్యక్రమం"ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. మాధవ, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి శ్రీ రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు గారి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ ఎమ్. మాధవ, రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు (1783–1817) కాలంలో ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రముఖ జమీందారుగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు ప్రాంతాల్లో ఆయన పరిపాలన విశేషంగా నిలిచిందని చెప్పారు. కృష్ణా నదీ తీరంలో ఉన్న అమరావతిని రాజధానిగా చేసుకొని పరిపాలిస్తూ, దాన్ని ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా అభివృద్ధి చేశారని వివరించారు.అలాగే దేవాలయ నిర్మాణా లు, పునర్నిర్మాణాలు, సంస్కృతి పరిరక్షణలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన పరిపాలిం చిన అమరావతినే ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర రాజధానిగా ప్రకటించడం విశేషమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజేష్, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ జాకీర్ భాషా, ఎన్.వి. సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ప్రకృతి నుంచి పాఠాలు నేర్చుకోవాలి

వేంపల్లె ఏప్రిల్ 27 ప్రభాతవార్త

విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే ఏడు విజయ సోపానాలను అలవర్చుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి సూచించారు. స్థానిక పట్టణంలో శ్రీనివాస హైస్కూల్ 14వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యాసంపదే అన్ని సంపదల్లో శ్రేష్ఠమన్నారు. భవిష్యత్తులో పాఠశాల రజతోత్సవం, స్వర్ణోత్సవం, వజ్రోత్సవం, ప్లాటినం ఉత్సవం, శతాబ్ది ఉత్సవాలను జరుపుకోవాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు ప్రకృతి నుంచి పాఠాలు నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కేశవులు, డైరెక్టర్లు చంద్రబాబు, చంద్రకిరణ్, అకాడమిక్ డైరెక్టర్ బాబు, చైర్ పర్సన్ లక్ష్మీకాంతమ్మ, ఇతర విద్యాసంస్థల ప్రతినిధులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల విందుగా కదిలిన బ్రహ్మారథం

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 333వ ఆరాధన గురు పూజ మహోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల కాంతులుగా విద్యుత్ దీప అలంకరణతో భక్తుల కోలాహలం మధ్య చూసినవారికి చూడముచ్చటగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆరాధన గురు పూజ మహోత్సవాల్లో అతి ముఖ్యమైన బ్రహ్మ రథోత్సవం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి దర్శనానికి వేలాదిమందిగా భక్త సందోహం తరలి వచ్చారు మఠాధిపతులు శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాముల ఆధ్వర్యంలో మేనేజర్ ఈశ్వరయ్య చారి పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఆరాధన గురు పూజ మహోత్సవాల్లో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి బ్రహ్మ రథోత్సవానికి మఠాధిపతి శ్రీ వీర దర్మజ వెంకటాద్రి స్వామి, ఈశ్వరి దేవి మఠాధిపతి శ్రీ శివ కుమార్ స్వామి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, అర్ డి ఓ రామ చంద్ర మోహన్ కొబ్బరి కాయ కొట్టి బ్రహ్మ రథోత్సవాన్ని కదిలించారు. భక్తుల భక్తి భావనతో కన్నుల విందుగా చూడముచ్చటగా స్వామివారి పుర వీధుల గుండా జై వీర బ్రహ్మ జై గోవిందమాంబజై నామస్మరణతో వైభవంగా జరిగింది స్వామివారి రథోత్సవం రోజు పోలీస్ వారి పటిష్టమైన బందోబస్తు మధ్య మైదుకూరు డిఎస్పి రాజేంద్రప్రసాద్ సీఐ శివశంకర్ ఎస్ఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ వారి పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా వైభవంగా ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమోహన్ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శంకర్ బాలాజీ తెలుగుదేశం పార్టీ మండల నాయకులు భక్తులు పురం ప్రజలు పాల్గొన్నారు.





## రుణాల మంజూరులో పొరపాట్లు జరగకుండా చూడాలి

మైదుకూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

గ్రామ సమైక్య సంఘాల సభ్యులకు రుణాల మంజూరులో ఎలాంటి పొరపాట్లు లేకుండా సిబ్బంది చూడాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. సోమవారం మైదుకూరు ఎంపీడీఓ సభా భవనంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గ్రామ సమైక్య అసిస్టెంట్లకు సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం ప్రతి ఒక్క అంశాన్ని యాప్ ల ద్వారా నిర్వహిస్తుందన్నారు. అక్రమాలు జరగకుండా నగదు రహిత లావాదేవీలకు చర్యలు చేపడుతుందన్నారు. నియోజకవర్గంలో 178 మం దికి సెల్ ఫోన్లు మంజూరయ్యాయన్నారు. సిబ్బంది సంఘాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తే కుటుంబం మొత్తం బాగుంటుందన్నారు.




## పెట్రోల్ బంకులను పరిశీలించిన తహసీల్దార్



దువ్వూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పెట్రోల్ బంకులను సోమవారం మండల తాసిల్దార్ సంజీవరెడ్డి పరిశీలించారు. ఆయన మండలంలో ఉన్న కానగూడూరు, బయనపల్లె, నేలటూరు, దువ్వూరులో ఉన్న పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి రికార్డులను తనిఖీ చేశారు. అలాగే స్టాక్ వివరాలను పరిశీలించి నిబంధనల మేరకు వాహనదారులకు పెట్రోల్, డీజిల్ అందివ్వాలని ఆదేశించారు. కొద్ది రోజులు క్యాన్లకు పట్టకుండా కేవలం వాహనాలకు మాత్రమే పరిమితంగా విక్రయించాలన్నారు. స్టాక్ వచ్చిన వెంటనే తమకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఒక్కొక్క పెట్రోల్ బంకుకు గ్రామ రెవెన్యూ అధికారులను ఇన్చార్జిలుగా నియమించి వారి పర్యవేక్షణలో వాహనదారులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

## పరిశోధనలో ప్రమాణాలే ముఖ్యం




వైవీయూ, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:

ప్రమాణాలే పరిశోధనకు ఊపిరి పోస్తాయని, వినూత్న పరిశోధనలు భావితరాలకు మార్గదర్శకాలుగా నిలుస్తాయని అలాంటి పరిశోధనలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పరిశోధక విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న రీసెర్చ్ ఓరియంటేషన్ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ పరిశోధనా పద్ధతులను తప్పక అనుసరించాలని సూచించారు. పరిశోధనలో నీతి, నైతిక విలువలు ఎంతో అవసరం అన్నారు. గ్రంథ చౌర్య విధానం పరిశోధకులకు పెద్ద కళంకాన్ని తెచ్చిపెడుతుందని, పరిశోధకులు పరిశోధనాంశ మూలాలలోకి వెళ్లి తమదైన దృక్పథంతో పరిశోధించాలని పిలుపునిచ్చారు. పరిశోధకుడు నిరంతర విద్యార్థిగా ఉండాలని, తమ పరిశోధనా అంశానికి సంబంధించిన ఆకరాల సేకరణలో, విశ్లేషణలు శాస్త్రీయ పద్ధతులను అనుసరించాలన్నారు. గౌరవ అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి శ్రీనివాస్ మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించాలని కోరారు. సామాజిక శాస్త్రాల పీఠాధిపతి ఆచార్య కంకణాల గంగయ్య మాట్లాడుతూ పరిశోధకులకు అనేక సమస్యలు ఎదురవుతాయని, సమస్యలకు భయపడి పరిశోధన మార్గాన్ని తప్పకూడదని సూచించారు. తెలుగు శాఖ శాఖాధిపతి ఆచార్య ఎం ఎం వినోదిని కార్యక్రమానికి సభా నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ ఆచార్యులు డాక్టర్ టి.రామ ప్రసాదరెడ్డి, ఆచార్య పి రమాదేవి, ఆచార్య ఎన్ ఈశ్వరరెడ్డి, తెలుగు శాఖ పరిశోధక విద్యార్థులు పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళల డిజిటల్ సాధికారతకు మరో అడుగు





బద్వేలు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త

బద్వేలు నియోజకవర్గంలో గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు లకు స్మార్ట్‌ఫోన్‌ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు కె. విజయమ్మ చేతుల మీదుగా ఏడు మండలాల్లో పనిచేస్తున్న 189 మంది వివో ఏలకు శాంసంగ్ మొబైల్ పరికరాలను అందజేశారు. స్థానిక వెలుగు మహిళా మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పంతో ఈ మొబైల్ కిట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 26 వేల మంది వివో ఏలకు సుమారు రూ.5.20 కోట్ల వ్యయంతో మొబైళ్ల పంపిణీ జరగడం మహిళల అభివృద్ధి పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని విజయమ్మ పేర్కొన్నారు. డ్వాక్రా మహిళలు డిజిటల్ లావాదేవీల్లో పారదర్శకత సాధించేందుకు "మన డబ్బు - మన లెక్కలు" అనే లక్ష్యంతో ఈ సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా గోపవరం, అట్లూరు మండలాల మహిళా వ్యాపారవేత్తలకు 'ఎగ్ కార్ట్'లను పంపిణీ చేశారు. అలాగే ఎస్ బి వి ఆర్ ట్రస్ట్ తరఫున కార్యక్రమంలో పాల్గొన్న 189 మంది మహిళలకు విజయమ్మ స్వయంగా చీరలు, తాంబూలాలు అందజేసి ఆశీర్వదించారు. మహిళల ఆర్థిక, డిజిటల్ సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ఏడు మండలాల ఏపీఎంలు, వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోసన్న , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగారెడ్డి , అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు పాపు దీపు మల్లికార్జున్ రెడ్డి బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి, స్టేట్ ముస్లింమైనారిటీ మాజీ డైరెక్టర్ బిగ్బాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహనాయుడు పి ఆర్ పి బాషా కలసపాడు మాజీ జెడ్పిటిసి భూపాల్ రెడ్డి ,గోపాల్ రెడ్డి ,రంగసముద్రం ఎంపీటీసీ కలవకూరి రమణ బద్వేల్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, ఏడు మండలాల ఏపీఎంలు, వెలుగు ప్రాజెక్ట్ సిబ్బంది మరియు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

రాజంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాజంపేట మండలం కడప రేణిగుంట జాతీయ రహదారి పక్కనే భువనగిరి కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. ఇప్పటికే కొండపై విద్యుత్ అలంకరణ పూర్తి చేశారు. కొండ పరిసరాలతో పాటు, రహదారి వెంట విద్యుత్ అలంకరణ చేశారు. ఆలయ శుద్ధి కోసం కోయిల్ అల్వార్ తిరుమంజనం కార్యక్రమాన్ని ఇప్పటికే పూర్తి చేశారు. బుధవారం బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు. గురువారం లక్ష్మీనరసింహస్వామి జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. మే 2న స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

## సింగిల్ విండో ఛైర్మన్‌గా రామిరెడ్డి

బద్వేలు ,ఏప్రిల్ 27, ప్రభాతవార్త



బద్వేల్ మండలం చిన్నకేశ పల్లి సింగిల్ విండో (పీఏసీఎస్) ఛైర్మన్‌గా మన్యం రామిరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఈ పదవి కల్పించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర సహకార శాఖ మంత్రి కింజారపు అచ్చం నాయుడు లకు కృతజ్ఞతలు తెలిపారు. వారితో పాటు ప్రత్యేకంగా తన పదవికి సహకరించిన ప్రత్యేకంగా బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పార్టీ అభివృద్ధికి తన వంతు పాటుపడతారని హామీ ఇచ్చారు. ఈ పదవి పార్టీ పట్ల తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.

## మజ్జిగ వితరణ



బద్వేలు అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :

వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మైదుకూరు రోడ్డు మంచినీటి చలివేంద్రం వద్ద సోమవారం మధ్యాహ్నం పబ్బతి శివరామ్ తల్లి పబ్బతి లక్ష్మీదేవి వైకుంఠ సమారాధన పురస్కరించుకొని సుమారు 5,00 మందికి పైగా పారుచారులకు మజ్జిగ వితరణ కార్యక్రమం బాలాజీ గ్రూప్ యండి కే,వి సుబ్బారావు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సత్యనారాయణ, హజరత్, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ, మరియు వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా పలువురికి మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం పబ్బతి లక్ష్మీదేవి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## సియం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం



సిద్ధవటం ఏప్రిల్ 27 ప్రభాతవార్త

సియం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాల బాధితులకు సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. సిద్ధవటం మండలం మాచుపల్లి గ్రామానికి చెందిన కాకర్ల మునెమ్మ, అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ మేరకు ఎమ్మెల్సీ రామ చంద్రయ్య చొరవతో సియం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మునెమ్మ కు ప్రభుత్వం 66796 రూపాయలు మంజూరు చేసింది. అలాగే ఒంటిమిట్ట మండలం కు చెందిన సుజాత కు 35028 రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ తమ ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్సీ రామచంద్రయ్య,టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు బాలిశెట్టి హరిప్రసాద్ రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ క్రిష్ణయ్య, టిడిపి నాయకులు పుత్తా యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాసవి జయంతి వేడుకల్లో వినూత్న సేవ

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 27: ప్రభాతవార్త :





స్థానిక పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను పురస్కరించుకుని ఆఒప కమిటీ అధ్యక్షులు నూకల రెడ్డయ్య సెక్రటరీ సి,వి నాగేశ్వరరావు, లెక్చరర్ చప్పరపు సుబ్బారావు, మాజీ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షుడు కే, వీ సుబ్బారావు, పలువురు కమిటీ సభ్యులు వినూత్నమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుతం వేసవి ఎండలు తీవ్రస్థాయిలో మండుతున్న నేపథ్యంలో, సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలువురు దాతల సహకారంతో సుమారు 300 మందికి పైగా బాటసారులకు, కార్మికులకు ఉచితంగా టోపీలను పంపిణీ చేశారు. అమ్మవారి జన్మదినోత్సవం సందర్భంగా కేవలం ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా, సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు కెవి సుబ్బారావు తెలిపారు. మండుతున్న ఎండల వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ టోపీలను అందజేయడం జరిగిందని సివి నాగేశ్వరరావు తెలిపారు, ఎండల వేళ ఇటువంటి ఉపయోగకరమైన వస్తువులను అవోప కమిటీ పంపిణీ చేయడం పట్ల స్థానికులు నిర్వాహకులను అభినందించారు. "ధర్మంశీలం అహింస అనే అమ్మవారి సందేశాన్ని పాటిస్తూ, తోటి వారికి సాయపడాలనే లక్ష్యంతో ఈ సేవా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆవోపా కమిటీ ట్రెజరర్ సుబ్రహ్మణ్యం వైస్ ప్రెసిడెంట్ కొంజేటి సుబ్బారావు జాయింట్ సెక్రెటరీ విశ్వనాథం శ్రీరాములు మరియు పలువురు కమిటీ సభ్యులు అన్నారు. ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలి," అని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి



సిద్ధవటం ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

మండలంలోని వెలుగుపల్లె గ్రామానికి చెందిన భూ సమస్యలను పరిష్కరించాలని ఆ గ్రామ రైతులు తెదేపా రాజంపేట బాధ్యుడు చమర్తి జగన్మోహన్ రాజు దృష్టికి తీసుకెళ్లారు. రాజంపేట తెదేపా కార్యాలయంలో సోమవారం వారు చమర్తిని కలిసి సమస్యలను వివరించారు. వెలుగుపల్లె గ్రామంలో పెన్నా తీరంలో ఉన్న సాగు భూములు సోమశిల రిజర్వాయరు ముంపునకు గురికావడంతో 2012లో ప్రభుత్వం రైతులకు పాక్షికంగా పరిహారం మంజూరు చేసిందన్నారు. పరిహారం తక్కువుగా చెల్లించడం వల్ల బాధిత రైతులైన తాము న్యాయస్థానాన్ని ఆశ్రయించామన్నారు. ప్రస్తుతం గ్రామంలో రీ సర్వే కొనసాగుతోందని, పరిహారం పొందిన రైతుల పేర్లు ఆన్లైన్లో తొలగించే అవకాశం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రైతులు ఆయన్ను కోరారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తామని చమర్తి హామీ ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్ యాదవ్, రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు నాగ మునిరెడ్డి, యువ నాయకుడు శ్రీనాథ్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## దుగ్గిరెడ్డి పిఎస్‌సిఎస్ ఛైర్మన్ పదవి

కలసపాడు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త:



మండలంలోని టిడిపి యువ నాయకుడు కల్లూరు దుగ్గిరెడ్డికి పి ఎస్ సి పి ఎస్ ఛైర్మన్ పదవి దక్కిందని కలసపాడు టౌన్ రాజశేఖర్ రెడ్డి సర్కిల్ దగ్గర మంత్రి లోకేష్ ఫోటోను పెట్టి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కల్లూరు దుగ్గి రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ పదవి ఇచ్చిన మంచూరు సూర్యనారాయణ రెడ్డికి ధన్యవాదాలు, అంతేకాకుండా నేను పార్టీకి సాయి శక్తుల కష్టపడతానని ఆయన తెలిపారు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలను అందరిని కలుపుకొని పోతానన్నారు. అలాగే ప్రహల్లాద రెడ్డి మాట్లాడుతూ మా మీద నమ్మకంతో చెరుకూరు రవికి మంచూరు సూర్యనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ మండలంలో కొత్తకోటకు సంబంధించిన సొసైటీ ఛైర్మన్ కల్లూరు దుగ్గిరెడ్డికి యువ నాయకుడికి ఇచ్చాడని ఆయనకు మాట లేకుండా పార్టీకి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



పులివెందుల ఏప్రిల్ 27, ప్రభాత వార్త :

గ్రామీణ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి ప్రతి ఒక్క కార్యకర్త తీసుకెళ్లి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీటెక్ రవి నాయకులకు కార్యకర్తలకు సూచించారు. సోమవారం చక్రాయపేట మండలం నాగులు గుట్ట పల్లెలో తెలుగుదేశం పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా జరిగింది. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి నాయకత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో రాబోయే సర్పంచ్, జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో అంకితభావంతో పని చేస్తేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయాలని సూచిం చారు. కార్యకర్తలు తమ సమస్యలను బిటెక్ రవి కి వివరించగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మండలానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక క్వారీ రద్దు చేయాలని వినతి

సుండుపల్లె, ఏప్రిల్ 27,ప్రభాతవార్త:

మండలం వైఎస్‌పాళెం గ్రామంలోని బాహుదా నది పరివాహక ప్రాంతంలో నడుస్తున్న ఇసుక క్వారీని తక్షణమే రద్దు చేయాలని కోరుతూ కూటమి నాయకులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్వారీ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా భారీ యంత్రాలతో అధిక స్థాయిలో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారని, దీని వల్ల భూగర్భజలాలు తగ్గిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. అక్రమ తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకుని క్వారీని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోజనసేన నేత రామ శ్రీనివాస్ మచ్చా లక్ష్మీనారాయణ, యూసుఫ్, యర్రంరెడ్డి, రామచంద్రయ్య, శ్రీనివాసరాజు, చింతల రామకృష్ణ, మాజీ సర్పంచ్ అంకాలు, హరికృష్ణ, వెంకటయ్య, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



## సబ్ కలెక్టర్, ఏఎస్పి ఆకస్మిక తనిఖీలు

రాజంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త

రాజంపేట డివిజన్లో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఎ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే సోమవారం పెట్రోల్ బంకులలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పెట్రోల్ బంక్ నిర్వహకులతో మాట్లాడారు. రికార్డులను తనిఖీ చేశారు. పెట్రోల్, డీజిల్ నిల్వలు బ్లాక్ చేస్తే సహించమని హెచ్చరించారు.

## గుండె వ్యాధుల పట్ల
# తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :



బద్వేల్ పట్టణంలోని వి,జి,కే హాస్పిటల్‌లో నెల్లూరు కిమ్స్ హాస్పిటల్‌కు చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ డి. సాహెబ్ పీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం స్థానిక ప్రజలకు ఎంతో మేలు చేకూర్చింది. ఈ సందర్భంగా గుండె వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యకరమైన గుండె కోసం వారు ప్రజలకు తెలియజేశారు, ఉప్పు మరియు నూనె వాడకాన్ని తగ్గించాలి. పీచు పదార్థం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, కూరగాయలు మరియు పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. జంక్ ఫుడ్ మరియు నూనెలో వేయించిన పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రతిరోజూ కనీసం 30 నుండి 40 నిమిషాల పాటు వేగంగా నడవడం యోగా లేదా ప్రాణాయామం చేయడం వల్ల గుండె పనితీరు మెరుగుపడుతుందన్నారు, రక్తపోటు మరియు మధుమేహం ఉన్నవారు వాటిని ఎప్పటికప్పుడు సంబంధించిన పరీక్షలు చేయించుకుంటూ అదుపులో ఉంచుకోవాలన్నారు. ఇవి గుండె జబ్బులకు ప్రధాన కారణాలు. ధూమపానం మరియు మద్యపానం గుండె రక్తనాళాలను దెబ్బతీస్తాయి. కాబట్టి వీటికి దూరంగా ఉండటం ప్రాణరక్షకం. అధిక ఒత్తిడి మరియు ఆందోళన గుండెపై ప్రభావం చూపుతాయి. తగినంత నిద్ర మరియు ధ్యానం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవాలన్నారు. 40 ఏళ్లు పైబడిన వారు కనీసం ఏడాదికి ఒకసారి ప్రాథమిక గుండె పరీక్షలు ఈసీజీ 2 ఈకో వంటివి చేయించుకోవడం మంచిదన్నారు. గుండెల్లో మంట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా ఎడమ చేతికి పాకే నొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే నిరక్ష్యం చేయకుండా వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించాలన్నారు, బద్వేల్ ప్రజలకు అత్యాధునిక గుండె వైద్య సేవలను చేరువ చేసేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతగానో ఉపయో అనంతరం బద్వేలు పట్టణంలో అనేక సంవత్సరాలుగా చలేంద్రానికి సహకరిస్తున్న డాక్టర్ సాహెబ్ పేరును చలివేంద్రం నిర్వాహకులు రమణ సీఏ నాగేశ్వరరావు మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ పద్ధతి చంద్రశేఖర్ శాలవత సత్కరించి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది



# వైభవంగా వాసవి మాత అమ్మవారికి వడి బియ్యం

బద్వేల్ అర్బన్ ఏప్రిల్ 27 ప్రభాతవార్త :





బద్వేల్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సోమవారం ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, సెక్రటరీ శ్రీనివాసులు మరియు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు అలాగే రాత్రి ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి మరియు పలువురు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వాసవి మాత అమ్మవారికి ఓడిబియ్యం వల్లింపు కార్యక్రమాన్ని నిర్వహించారు, అమ్మవారికి సుంకు రామకృష్ణ సతీమణి వాసవి, పెసల సురేష్ సతీమణి సుజాత, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య సతీమణి అరుణ, చిన్ని శివ శ్రీనివాసులు సతిమని లక్ష్మీదేవి, బొమ్మిడాల శ్రీనివాసులు సతీమని వెంకటలక్ష్మి, సగల మురళీకృష్ణ సతీమణి శ్రీదేవి న్నిచ్చిన మెట్ల రాజా చెల్లెలు వాసవి,సింగంశెట్టి శ్రీనివాసులు సతీమణి కోటేశ్వరి, జూటూరు సుదర్శన్ సతీమణి లక్ష్మి, కనిశెట్టి రాధాకృష్ణ సతిమని అపూర్వ, కనిశెట్టి మురళి కనిశెట్టి శివ శంకర ప్రసాద్ సతీమణి నాగ కీర్తన కొలిశెట్టి వెంకట రమణయ్య సతీమణి సుబ్బరత్నమ్మ, తెలనాగుల వెంకటరాజ ప్రసాదరావు సతీమణి రాజ్యలక్ష్మి తిరునామల కిషోర్ బాబు సతీమణి నాగమణి యాదాల జయసింహ రాజు సతీమణి కుటుంబ సభ్యుల వాసవి మాత అమ్మవారి సన్నిధిలో ఒడిబియ్యం కార్యక్రమం అనంతరం ప్రత్యేక అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో పలువురు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రపంచ వేదికగా గోల్డ్ అవార్డు దక్కించుకున్న యామవరం విద్యార్థిని




**ముద్దనూరు,ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని యామవరం గ్రామానికి చెందిన తొమ్మిదవ తరగతి చదువుతున్న సాన్విక రెడ్డి ప్రపంచ దేశాల వేదికగా దేశంలో నిర్వహించిన ఇంటర్నేషనల్ క్రియేటివిటీ అండ్ ఇన్నోవేషన్ 2026 ప్రతిష్టాత్మక గోల్డ్ అవార్డును నవదృష్టి అనే పరికరాన్ని ఆవిష్కరించి సాధించినట్లు పేర్కొన్నారు. సాన్విక ఆవిష్కరించిన ప్రాజెక్ట్ నవదృష్టి. ఇది సాంకేతికతను సామాజిక ప్రయోజనం కోసం ఎలా ఉపయోగించవచ్చో అనడానికి ఒక అద్భుతమైన ఉదాహరణ. దృష్టి లోపం ఉన్నవారి కోసం దృష్టిని సరికొత్తగా ఆవిష్కరించడం ద్వారా, సాన్విక కేవలం అవార్డును గెలుచుకోవడమే కాకుండా, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహదపడిందిని ప్రపంచ వేదికగా కొనియాడారు. మన భారత దేశ ప్రతిష్ఠను పెంచి, మనల్ని ఎంతో గర్వపడేలా చేసింది. ప్రపంచ వేదికగా సాన్విక తన తండ్రి శశిధర్ రెడ్డి, తల్లి సుష్మ, నానమ్మ, తాతయ్యల సహకారంతోనే ఇంతటి ఘనతను సాధించానని పేర్కొన్నారు.

## గోవధ నిర్మూలనపై తాసిల్దార్‌కు వినతి పత్రం



**ముద్దనూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
గోవధ నిర్మూలలపై దేశవ్యాప్తంగా వినతి పత్రాలు అందజేస్తున్న సందర్భంగా మండలంలోని తహసిల్దార్ కార్యాలయ భవనంలో ఎమ్మార్వో ఎండి అలీ ఖాన్‌కు ఆర్ఎస్ఎస్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు వినతి పత్రం అందజేశారు. దేశం మరియు భారతీయ సంస్కృతి ప్రయోజనం స్వదేశీ భారతీయ పశువులకు జాతీయ గౌరవం కల్పించాలని, తెలియజేయడమే గో సన్మాన్ లక్ష్యం. దేశం, భారతీయ సంస్కృతి ప్రయోజనం కోసం అన్ని స్వదేశీ భారతీయ పశువులకు, జాతీయ గౌరవం కల్పించడానికి, రాజ్యాంగ చట్టంలో అహింసా మార్గాల ద్వారా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేయడం మా ప్రాథమిక లక్ష్యం. గో సేవకు కేంద్రం చట్టాలుఅమలు, భారతదేశంలో గో సేవ కోసం కేంద్ర మంత్రిత్వ శాఖ ఏర్పాటు, గో ఆధారిత వ్యవసాయం, పంచగవ్య ఉత్పత్తులు ఉత్తత్తి మార్కెటింగ్ పెంచడం వంటి తదితర అంశాలపై దేశవ్యాప్తంగా వినతి పత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విశ్వహిందూ పరిషత్ సభ్యులు, గోమాత ప్రేమికులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిపల్లిలో రథోత్సవం

**నందలూరు, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
నాగిరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 533వ ఆరాధన మహోత్సవాల సందర్భంగా రథోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని సుందరంగా అలంకరించిన రథంపై ప్రతిష్టించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. రథోత్సవంలో యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ తమ



భక్తి చాటారు. భక్తుల జైజైకారాలతో గ్రామం మార్మోగింది. రథం గ్రామ వీధుల గుండా సాగుతుండగా భక్తులు పూలతో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొత్తపల్లి శ్రీనివాసులు ఆచారి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## సమ్మర్ క్యాంప్ ఏర్పాటు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పట్టణం రామేశ్వరం బాల బాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో నేటి నుండి జూన్ 6 వరకు సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నట్లు గ్రంథాల అధికారి తెలిపారు. ప్రధానంగా ఈ కార్యక్రమం విద్యార్థుల సృజనాత్మకత ప్రతిభ మరియు నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అన్నారు ఈ సమ్మర్ క్యాంప్ లో రీడింగ్ రైటింగ్ డ్రాయింగ్ డాన్స్ మ్యూజిక్ మరియు క్రీడలు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మర్ క్యాంపు కార్యక్రమాలలో పిల్లలు పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు విద్యార్థులకు వినోదంతో పాటు జ్ఞానాన్ని కూడా అందిస్తుందన్నారు ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి ఆత్మవిశ్వాసం పెరగడానికి సహాయపడుతుందని తెలిపారు అందువల్ల ఈ క్యాంపులో ప్రతి విద్యార్థి పాల్గొనడం చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

# మే 2 నుండి 8 వరకు అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాలు

**రాజంపేట, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
పదకవితా పితామహుడు అన్నమయ్య 618వ జయంతి ఉత్సవాలు మే 2 నుండి 8 వరకు వైభవంగా నిర్వహించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. జయంతి ఉత్సవాలను అటు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక, బోయినపల్లిలోని 108 అడుగుల అన్నమయ్య థీమ్ పార్క్ లోఆధ్యాత్మిక కళోత్సవాల సందడి చేయనున్నాయి.సంకీర్తనలతో శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసిన పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారికి నీరాజలను అందించనుంది. తాళ్లపాకలోని ధ్యానమందిరంలో మే 2వ తేదీన ఉదయం 9 గంటలకు కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మొదటగా అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు మరియు స్థానిక కళాకారులచే సప్తగిరి సంకీర్తన గోష్ఠి గానం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు శ్రీవారి కల్యాణం కన్నుల పండుగగా జరుగనుంది. ఇందులో భాగంగా మే 2 నుండి 8వ తేదీ వరకు ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు గాత్ర సంగీతం, హరికథ, నృత్య, నాటక ప్రదర్శన కార్యక్రమాలు జరుగనున్నాయి.కడప రేణిగుంట జాతీయ రహదారిలోని 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద మే 2వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు




ఊంజల్ సేవ జరుగనుంది. అదేవిధంగా మే 2 నుండి 8వ తేదీ వరకు సాయంత్రం 6.30 నుండి రాత్రి 8.30 గంటల వరకు సంగీత, వాద్య, హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి.

# ప్రయాణికుల సౌకర్యార్థం స్థానిక ఎగ్జిట్ అవసరం

రైతులకు న్యాయమైన పరిహారం కల్పించాలి

మతపరమైన కట్టడాలకు హాని లేకుండా మార్పులు చేయాలి

బెస్తవారి పల్లె వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవే ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలి

హైవే అధికారులకు బిటెక్ రవి సూచనలు




**పులివెందుల, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
అమరావతి నుండి బెంగళూరు వరకు నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో భాగంగా పులివెందుల ప్రాంత ప్రజల సౌకర్యార్థం మెడికల్ కాలేజీ సమీపంలో ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేయాలని టీడీపీ నాయకుడు బీటెక్ రవి డిమాండ్ చేశారు. సోమవారం హైవే పనుల పురోగతిపై స్పందిస్తూ ఆయన ఈ మేరకు అభిప్రాయం వ్యక్తం చేశారు. హైవే అధికారులతో ఆయన సమస్యల పై చర్చించారు. హైవే చుట్టూ బారికేడ్లు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులు ఎక్కడ పడితే అక్కడ ఎక్కడం, దిగడం సాధ్యం కాదని, కేవలం టోల్ గేట్ల వద్ద మాత్రమే ప్రవేశం, నిష్క్రమణకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పులివెందుల మెడికల్ కాలేజీ వద్ద ఎగ్జిట్ పాయింట్ ఏర్పాటు చేస్తే కడప, కదిరి ప్రాంతాలకు వెళ్లే వారికి, స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో ఎగ్జిట్ పాయింట్‌తో పాటు రెస్ట్ ఏరియా, పెట్రోల్ బంక్‌లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ అంశంపై కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం మీడియా తో బిటెక్ రవి మాట్లాడుతూ హైవే నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ, సుబ్బారెడ్డి అనే రైతు సుమారు 12 ఎకరాల భూమిని కోల్పోయారని, ప్రభుత్వం ఇస్తున్న పరిహారం ప్రస్తుత మార్కెట్ ధరకు సరిపోలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే వంతెనల ఎత్తు తక్కువగా ఉండటం వల్ల భారీ యంత్రాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వచ్చిన ఫిర్యాదులను అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. తుమ్మలపల్లి చర్చి, మల్లెల మసీదు వంటి మతపరమైన కట్టడాలకు ఎటువంటి నష్టం కలగకుండా హైవే అలైన్‌మెంట్‌లో మార్పులు చేయాలని కోరారు. శ్రీకృష్ణ దేవాలయ భూముల ఆక్రమణపై వస్తున్న ప్రచారంలో నిజం లేదని స్పష్టం చేశారు. గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆలయ అభివృద్ధికి రూ.2 కోట్లు కేటాయించారని, ప్రస్తుత ప్రభుత్వం కూడా నిధులు మంజూరు చేసిందని తెలిపారు. ఆలయ నిర్వహణ ఖర్చులకు ఆదాయ వనరుగా ధ్యాన మందిరం నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. పులివెందుల ప్రాంత అభివృద్ధికి గ్రీన్ ఫీల్డ్ హైవే కీలకమని, స్థానిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన సౌకర్యాలు కల్పించాలనే డిమాండ్‌కు ప్రాధాన్యం ఏర్పడుతోంది

# ఎంఆర్ వ్యాక్సిన్‌తో సంపూర్ణ ఆరోగ్యం

**బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 27, ప్రభాతవార్త**
మీజిల్స్ రుబెల్లా (ఎం ఆర్) వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా పిల్లలను ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షించి సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించవచ్చని కోటవీధి వైద్యాధికారి సౌమ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని కోటవీధి యుపిహెచ్సీ పరిధిలో అభరావతి వీధి అంగన్వాడి కేంద్రంలో ప్రత్యేక ఎం ఆర్ వ్యాక్సిన్ శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ, 10 నుండి 12 నెలల లోపు పిల్లలకు మొదటి డోసు, 16 నుండి 24 నెలల మధ్య రెండవ డోసు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. ఈ వ్యాక్సిన్ వల్ల మీజిల్స్, రుబెల్లా వంటి వ్యాధులతో పాటు అతిసారం, నిమోనియా వంటి సమస్యలు తగ్గి, శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ వ్యాక్సిన్ కార్యక్రమం ఈ నెల నుండి అక్టోబర్ వరకు మూడు విడతలుగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఇటీవల పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు ఉదయం 10 గంటల లోపు పనులు ముగించుకొని, సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బయటకు రావాలని సూచించారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వైద్య సిబ్బంది ద్వారా అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే ఏఎన్ఎం, ఆశా కార్యకర్తల వద్ద పొందవచ్చని తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీరామయ్య మాట్లాడుతూ, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల పెరుగు



దలను నివారించవచ్చని చెప్పారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా" అనే నినాదంతో ప్రతి ఇంటిని సందర్శించి లార్వా సర్వే, ఫీవర్ సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని రకాల మందులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఖర్చు చేయకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశా కార్యకర్త జయలక్ష్మి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఇంధన సరఫరాలో తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు

**కడప, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
జిల్లాలో ఇటీవల పెట్రోల్, డీజిల్ సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు తాత్కాలిక రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తెలిపారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లాలో ఇంధన సరఫరాపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, జేసీ డా. నిధి మీనా లతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ.. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు అయిన ।పీదిలి, బీశిదిలి, తీశిదిలి, నయారా, రిలయన్స్ సంస్థలకు చెందిన పలు రిటైల్ అవుట్‌లెట్లలో ఇంధనం కొరత ఏర్పడటం జరిగిందన్నారు. ఇంధన సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు సమానంగా, నిరంతరంగా ఇంధనం అందించేందుకు ఇంధన సరఫరాలో రేషనలైజేషన్ విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 242 పెట్రోల్ బంకులు ఉండగా, వీటికి వివిధ డిపోల నుంచి ట్యాంకర్ లారీల ద్వారా సరఫరా జరుగుతోందన్నారు. అయితే గ్లోబల్ స్థాయిలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో బల్క్ వినియోగదారులు రిటైల్ బంకులపై ఆధారపడటం పెరిగిందన్నారు. దీని వల్ల కొద్దిసమయంలోనే కొన్ని బంకులలో డీజిల్ పూర్తిగా అయిపోవడం, తద్వారా సరఫరా జాప్యం ఏర్పడి ఇతర బంకులపై ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని కలెక్టర్ వివరించారు. జిల్లాలో HPCLకు చెందిన 95 బంకుల్లో 31 బంకులు, IOCLకు చెందిన 67 బంకుల్లో 17 బంకులు, BPCLకు చెందిన 63 బంకుల్లో 19 బంకులు, ESSAR/నయారా సంస్థకు చెందిన 14 బంకుల్లో 3 బంకులు, రిలయన్స్‌కు చెందిన 3 బంకుల్లో 1 బంకులో నిల్వలు లేకపోవడం గమనార్హం అన్నారు. మొత్తం 242 బంకుల్లో 71 బంకుల్లో ఇంధన కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సాధారణ వినియోగానికి 10 శాతం అదనంగా ఇంధన సరఫరా చేయాలని ఆయిల్ కంపెనీలను ఆదేశించినట్లు తెలిపారు. అలాగే రెవెన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో ప్రతి పెట్రోల్ బంక్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి, సరఫరా మరియు అమ్మకాలపై నిఘా ఉంచుతున్నట్లు చెప్పారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్ (ఫోన్: 08562246344) ఏర్పాటు చేయగా, ప్రతి ఆయిల్ కంపెనీకి ఉప కలెక్టర్లను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించి సమన్వయం కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఇంధన సరఫరా సమానంగా జరిగేలా తాత్కాలికంగా "రేషనలైజేషన్" విధానం అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ విధానం ప్రకారం మూడు చక్రాల ప్యాసింజర్ ఆటోలకు ఎలాంటి పరిమితి లేకుండా డీజిల్ అందించనుండగా, కార్లు మరియు చిన్న సరుకు వాహనాలకు గరిష్టంగా 30 లీటర్లు, ప్రైవేట్ బస్సులు మరియు సరుకు రవాణా లారీలకు 100 లీటర్లు, వరికోత యంత్రాలకు 80 లీటర్ల వరకు మాత్రమే డీజిల్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. ఇకపై పెట్రోల్ బంకుల వద్ద బాటిల్స్, క్యాన్లు, డ్రమ్స్‌లో ఇంధనం నింపడం పూర్తిగా నిషేధించబడిందని హెచ్చరించారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేయకుండా ప్రభుత్వ చర్యలకు సహకరించాలని జిల్లా యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.



## శివోహం సేవలు ప్రశంసనీయం

**ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
శివోహం సేవలు ప్రశంసనీయమని పట్టణ ప్రముఖ డాక్టర్ దాదిరెడ్డి నాగదస్తగిరిరెడ్డి అన్నారు. శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సోమవారం స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం పట్టణ ప్రముఖ వైద్యులు నాగదస్తగిరి రెడ్డి, సులోచన దేవి దంపతులు, కుటుంబ సభ్యుల సహకారంతో దాదాపు 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారంఅగస్త్యేశ్వరుని కృపతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం ప్రతినిధులు ఎం సూర్యనారాయణ రెడ్డి, ఎంవి నారాయణ, లింగారెడ్డి, లక్కిరెడ్డి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను పరిష్కరించండి..



**వేంపల్లి, ఏప్రిల్ :27 ప్రభాతవార్త**
వేంపల్లి మండల పరిధిలోని వివిధ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జనసేన పార్టీ పులివెందుల ఇంచార్జ్ డాక్టర్.హరీష్ తహసిల్దారును కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ పయ్యావుల మోహన్ కృష్ణ ని జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. తదనంతరం డాక్టర్ హరీష్ మాట్లాడుతూ పట్టాదారు భూములు, డికెట్ భూములు, రైతుల పాసుపుస్తకాలు, డీజిలు, పెట్రోలు కొరత గురించి మాట్లాడీ తక్షణమే ఈ కొరత లేకుండా చేయాలని తహసిల్దార్ ను కోరారు. ఈ అంశాలపై తహసిల్దార్ సానుకూలంగా స్పందించినారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గోసల ఆంజనేయులు, సుధీర్ రెడ్డి, దేవా, పోతిరెడ్డి జయ చంద్రా, అంజి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**దువ్వూరు, ఏప్రిల్ 27, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దాసరి పల్లె గ్రామంలో గత వారం పొలం గట్టు విషయంపై జరిగిన ఘర్షణలో మరణించిన శ్రీనివాసులు కుటుంబాన్ని సోమవారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి సంఘటన ఎలా జరిగింది అనే విషయాలను ఆరా తీశారు. అనంతరం వారితో మాట్లాడుతూ కుటుంబానికి



అండగా ఉంటానని, ఎటువంటి సహాయం కావాలన్నా అందిస్తామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబానికి చెందిన కుమారునికి ఉద్యోగం ఇవ్వాలని, అలాగే తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్నందున ప్రమాద బీమా సౌకర్యాన్ని వెంటనే అందివ్వాలని వారు కోరారు. వారితో మాట్లాడుతూ ఈ రెండు విషయాలను వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, మేకల శ్రీనివాసులు, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాచమల్లుపై అసత్య ఆరోపణలు తగదు

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 27 ప్రభాతవార్త**
మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం మాజీ కౌన్సిలర్ మురళీధర్ రెడ్డికి తగదని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జమ్మలమడుగు నియోజకవర్గ పరిశీలకులు పోరెడ్డి నరసింహారెడ్డి మండిపడ్డారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నివాసంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ బొల్లవరం ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద దాదాపు 150 కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి విషయంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆరోపణలకు స్పందించిన కౌన్సిలర్ మురళీ ఆ భూమిని రాచమల్లు శివప్రసాద్ రెడ్డే కాజేసే యత్నం చేశారని, అందుకోసం బంగారు రెడ్డి ఆదేశాలతో తాను, మురళీ గత ప్రభుత్వంలో ఆ స్థలాన్ని పరిశీలనకు వెళ్లామని సత్య దూరమైన వ్యాఖ్యలు చేయడం పై మండిపడ్డారు. అక్కడికి తాము ఎందుకు వెళ్లింది, ఏం చేసింది స్పష్టంగా చెప్పకుండా అసత్యాలు మాట్లాడటం సరికాదన్నారు. రెండు సార్లు రాచమల్లు మురళీ కి కౌన్సిలర్ గా అవకాశం కల్పించారని, అతని కుమార్తెకు ఎంబిబిఎస్ సీట్ కోసం జగన్ ద్వారా సహకరించారని గుర్తు చేశారు. స్థాయి తెలుసుకుని మాట్లాడాలని సూచించారు. తన వ్యాఖ్యలపై తాను అహోబిలం నరసింహ స్వామి వద్ద ప్రమాణానికి సిద్ధమని తెలిపారు. అవాస్తవాలు మాట్లాడటం మానుకోవాలని సూచించారు. మహర్షి స్కూల్ పై ఫిల్ వేయటం వాస్తవమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఖాజామోహిద్దీన్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు చింతల దానమ్మ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, గుర్రం లావణ్య, నాయకులు గంజికుంట ఆంజనేయులు, ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### స్థానిక సమస్యలు

# మండల స్థాయిలోనే పరిష్కరించాలి






**కడప, ఏప్రిల్ 27 ప్రభాతవార్త :**
వేసవిలో అర్జీదారుల ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని.. క్షేత్ర స్థాయిలో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని.. జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి డిఆర్వో వెంకటపతి తోపాటు పలువురు జిల్లా స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిజిఆర్ఎస్ వ్యవస్థ ద్వారా అర్జీదారులకు సంతృప్తి కరమైన, నాణ్యమైన వేగవంతమైన పరిష్కారాన్ని అందిస్తోందన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యంగా ప్రజల వ్యయ ప్రయాసలను దృష్టిలో ఉంచుకుని క్షేత్ర స్థాయిలోనే ప్రజల సమస్యలను స్థానికంగానే గుర్తించి మండల స్థాయిలోనే పరిష్కరించేలా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. వేసవి మండుటెండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయట తిరగకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన పెంచాలన్నారు. అలాగే వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై.. ఆయా శాఖల అధికారులు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్ శాఖలు.. ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక దృష్టి సారించాలని, పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వేసవి తీవ్రతను అధిగమిస్తూ.. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. జనగణన దేశ అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రక్రియ అని, ప్రతి పౌరుడు ఖచ్చితమైన వివరాలను సమర్పించడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలు జనగణనలో సక్రమంగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తోడ్పడేలా అధికారులు ప్రజల్లో అవగాహన పెంచాలని కోరారు.